క్లుప్తంగా

వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు రేపు

రాపూరు: సమీపంలోని మద్దెలమడుగు వద్ద ఉన్న ఏఎంసీ కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా వారోత్సవాలకు ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి పొదుపు సంఘాల మహిళలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

కండలేరులో 12.115 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 12.115 టీఎంసీలు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్ రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 160 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ కాలువకు 360 క్యూసెక్కుల నీటిని విడుదలచేస్తున్నట్లు పేర్కొన్నారు.

చెరువులకు తెలుగుగంగ జలాలు



డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని కలిసిన రైతులు

పెళ్లకూరు: తెలుగుగంగ జలాలను చెరువులకు విడుదల చేయించి సాగునీటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యానారాయణరెడ్డి అన్నారు. ఆదివారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో చెంబేడు, చెన్నప్పనాయుడుపేట, అర్థమాల గ్రామాలకు చెందిన పలువురు రైతులు చిల్లకూరులో సత్యనారాయణరెడ్డిని కలిసి విన్నవించారు. ఈ ఏడాది తెలుగుగంగా జలాలు చెరువులకు విడుదల చేయకపోవడంతో వరిపైరు చివరి తడికి ఇబ్బందులు తప్పవని తెలిపారు. అందుకే గంగ జలాలను విడుదల చేయించాలని కోరారు. స్పందించిన కామిరెడ్డి తెలుగుగంగ ఉన్నతాధికారులతో మాట్లాడి గంగ జలాలను 7వ బ్రాంచ్ కాలువ ద్వారా చెరువులకు విడుదల చేయించేలా చర్యలు చేపడుతామన్నారు. ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, రైతులు బెల్లపు వేణురెడ్డి, రాఘవయ్య, రమణయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

హిటాచీ స్వాధీనం

సైదాపురం: ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అటవీ ప్రాంతంలో ఖనిజ సంపద కోసం తవ్వకాలను సాగిస్తున్న హిటాచీ వాహనాన్ని ఆదివారం నెల్లూరు అటవీశాఖ రేంజర్ మాల్యాద్రి పట్టుకున్నారు. చాగణం అటవీ బీట్ పరిధిలోని తోకలపూడి ప్రాంతంలో ఖనిజ సంపద కోసం తవ్వకాలను సాగిస్తున్నట్లు సమాచారం అందడంతో ఆ ప్రాంతంలో తమ సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. అక్రమంగా త్వవకాలను సాగిస్తున్న హిటాచీ వాహనాన్ని స్వాధీనం చేసుకుని నెల్లూరు అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు రేంజర్ మాల్యాద్రి తెలిపారు.

భారీ ర్యాలీలతో తరలిన నాయకులు



గూడూరు పట్టణంలో కార్ల ర్యాలీ

గూడూరు రూరల్: సామాజిక సాధికార యాత్రలో భాగంగా కోట పట్టణంలో ఆదివారం జరిగిన బహిరంగ సభకు గూడూరు నియోజకవర్గంలోని అన్నీ మండలాల నుంచి భారీ ఎత్తున నాయకులు ర్యాలీలుగా తరలివెళ్లారు. గూడూరు పట్టణం, రూరల్, చిల్లకూరు నుంచి వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఎద్దల నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో బైక్, కార్ల ర్యాలీలు నిర్వహించారు. కోట క్రాస్‌రోడ్డులో వైఎస్సార్ సీపీ శ్రేణులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య, వైఎస్సార్ సీపీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునీల్‌రెడ్డి, కందల సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, అశోక్ పాల్గొన్నారు.

మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ గూడూరు సమన్వయకర్త మేరిగ మురళి



జ్యోతి వెలిగించి సభను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, అనిల్‌కుమార్‌యాదవ్, కిలివేటి సంజీవయ్య, బీద మస్తాన్‌రావు తదితరులు



కోటలో జనభేరి

వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా గూడూరు నియోజకవర్గంలోని కోట జనంతో నిండిపోయింది. అగ్రనేతలంతా తరలిరావడంతో జనం పోటెత్తారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కోసం వైఎస్సార్ సీపీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను నేతలు వివరిస్తుండగా కేరింతలతో స్వాగతించారు.



అంబేద్కర్‌కు నేతల నివాళి



సామాజిక సాధికార బస్సుయాత్రకు హాజరైన జన సందోహంలో ఓ భాగం



అభివాదం చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, మేరిగ మురళి



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ గూడూరు సమన్వయకర్త మేరిగ మురళీధర్



సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి



వాయిద్యాల హోరు

నెరవేరనున్న సొంతింటి కల

రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరనుంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేను విన్నాను... నేను ఉన్నాను... అంటూ భరోసా ఇస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారు. గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన టిడ్కో గృహాల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేశారు. పూర్తయిన ఈ టిడ్కో గృహాలను లబ్ధిదారులకు సోమవారం స్వాధీనం చేయనున్నారు.

- గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మాణాలు
- నేదురుమల్లి సారథ్యంలో ఊపందుకున్న టిడ్కో ఇళ్ల పనులు
- ప్రారంభానికి సర్వం సిద్ధం చేసిన అధికారులు



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న టిడ్కో గృహాలు

వెంకటగిరి రూరల్: టీడీపీ హయాంలో పేదల దగ్గర మూడు దఫాలుగా లబ్ధిదారుల నుండి నగదు వసూలు చేసి టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. అధికారం చేపట్టిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాట కంటే మిన్నగా అసంపూర్తిగా నిలిచిపోయిన టిడ్కో గృహాల నిర్మాణానికి రివర్స్ టెండరింగ్ ఆహ్వానించారు. ఈ మేరకు వెంకటగిరి టిడ్కో గృహాల నిర్మాణానికి గత ప్రభుత్వం కంటే తక్కువగా 11.01 లెస్‌తో పనులు వేగవంతం చేశారు. వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఎప్పటి కప్పుడు నిర్మాణాలను పర్యవేక్షిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో 1824 టిడ్కో ఇళ్లు ఉన్నాయి. ప్రస్తుతం 21 బ్లాక్‌లలో 1008 ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వీటిని సోమవారం లబ్ధిదారులకు స్వాధీనం చేయడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ గృహాలకు 10.43 కోట్లతో మౌలిక సదుపాయాలు, 1.99 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్, 2.27 కిలోమీటర్లు మేర 40 అడుగుల వెడల్పు ఉన్న రోడ్లు, 4.81 కిలోమీటర్ల డ్రైనేజీ, తాగునీటి ట్యాంకులను ఏర్పాటు చేశారు. రూ.3.70 కోట్లతో మురుగునీటిని శుద్ధి కర్మాగారం (ఎస్‌టీపీ) నిర్మాణాలు పూర్తిచేశారు.

వెంకటగిరికి రానున్న నేతలు

టిడ్కో గృహాల పంపిణీకి వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సర్వం సిద్ధ చేశారు. ఇళ్ల పంపిణీ కారక్రమానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలం సురేష్, పర్యటక సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కే రోజా, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తిరుపతి ఎంపీ ఎం.గురుమూర్తి, ఎమ్మెల్సీలతోపాటు అధికారులు కార్యక్రమానికి హాజరుకానున్నట్లు టిడ్కో ఎస్‌ఈ జాన్స్ సైమన్‌రావు తెలియజేశారు.

పేదలకు అండగా ఉండే ప్రభుత్వం



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో టిడ్కో గృహాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రివర్స్ టెండరింగ్ ద్వారా పనులు పునః ప్రారంభానికి చర్యలు తీసుకుని వేగవంతం చేశాం. మౌలిక సదుపాయల కల్పనతోపాటు ఉచిత రిజిస్ట్రేషన్‌తో లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేస్తున్నాం. టిడ్కో గృహాల ఎదురుగా 110 ఎకరాల్లో నగర వనం నిర్మించనున్నాం.

– నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు






రూ.3.70 కోట్లతో నిర్మాణం చేపట్టిన ఎస్‌టీపీ, టిడ్కో గృహాల వద్ద ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్, విశాలమైన రోడ్లు, అండర్ వాటర్ ట్యాంక్

జన సంద్రమైన సాధికార యాత్ర

కోట: పట్టణంలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతంగా సాగింది. వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కోట పట్టణం కిక్కిరిసింది. పార్టీ అగ్రనాయకులు రీజినల్ కో–ఆర్డినేటర్, ఎంపీ విజయసాయిరెడ్డి, డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డికి గోపాల్‌రెడ్డి విగ్రహం దగ్గర వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. అక్కడ నుంచి సభావేదిక వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. వారికి స్థానిక నేతలు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. బాణాసంచా మోత, కోలాటాలు, నృత్యాలు, తప్పెట్లు, డప్పు వాయిద్యాలతో దాడి పాడవున ర్యాలీ ఉత్సాహంగా సాగింది. దీంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది. విఘ్నేశ్వరుని దేవ స్థానం వద్ద ప్రత్యేక పూజల అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సభాస్థలి వద్ద కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఆయన తనయుడు రజిత్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గాంధీబొమ్మ సెంటర్ నుంచి మూడు వైపులా రోడ్లు జనంతో కిక్కిరిసి పోయాయి. సభావేదికపై మాజీమంత్రి నెల్లూరు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతున్నంత సేపు ఈలలు, చప్పట్లుతో అభిమానులు హోరెత్తించారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు స్థానిక అంశాలను ప్రస్తావిస్తూ అటు నల్లపరెడ్డి, ఇటు నేదురుమల్లి కుటుంబాల రాజకీయ ప్రాధాన్యం, వారు ఈ ప్రాంతానికి చేసిన సేవలను ప్రస్తావించడంతో జనం చప్పట్లతో మద్దతు ప్రకటించారు. సభలో మేరిగ మురళీధర్ మాట్లాడుతూ సామాన్య కార్తకర్త స్థాయి నుంచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తనను ఏ విధంగా పైకి తీసుకువచ్చింది వివరించారు. అదేవిధంగా పాశం సునీల్ పార్టీకి చేసిన ద్రోహాన్ని ఎండగడుతూ చేసిన ప్రసంగాన్ని సైతం జనం చప్పట్లతో స్వాగతించారు. గూడూరు నియోజకవర్గంలోని అన్నీ మండలాల కన్వీనర్లు పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, నేదురుమల్లి ఉదయశేఖర్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ నరమాల వెంకటరమణయ్య, ఎంపీపీ దాసరి అంజమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు కోటయ్య, వేమారెడ్డి షణిల్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరాతో వెలుగు



పొదుపు మహిళలకు చెక్కును అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

కలువాయి: వైఎస్సార్ ఆసరా పథకంతో మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కలువాయి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన నాలుగో విడత ఆసరా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆసరా కింద కలువాయి మండలంలోని 7119 మంది సభ్యులకు నాలుగో విడతకు సంబంధించిన రూ. 4.77 కోట్లు విలువ చేసే మెగా చెక్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ కలువాయి మండల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్నారు. జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్, సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి, పీడీ సాంబశివారెడ్డి, ఎంపీడీఓ గోవర్ధన్, డీటీ మంజుల, ఏపీఎం సారా స్రవంతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైవీ సుబ్బారెడ్డికి ఘన సత్కారం



వైవీ సుబ్బారెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే కిలివేటి, వైఎస్సార్ సీపీ నేతలు

నాయుడుపేట: టీటీడీ పాలక మండలి మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శాలువాతో సత్కరించారు. నాయుడుపేట–పెళ్లకూరు సరిహద్దుల్లోని హోటల్‌లో కలిసి వైఎస్సార్ సీపీ నేతలు నాయకులతో సత్కరించారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నేతలు ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపికలు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు, తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాలకు చెందిన పార్టీ నాయకులను ఎమ్మెల్యే కిలివేటి దగ్గరుండి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జలదంకి ధనుంజయరెడ్డి, పాదర్తి హరిరెడ్డి, బైన మల్లికార్జునరెడ్డి, కటకం జయరామయ్య, జిలానీ, అనపల్లి లక్ష్మయ్య, ఆబోతుల బాబు, పేట చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.